క్లుప్తంగా

బ్యాంకులో రైతుల రద్దీ



పాన్‌గల్: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో సోమవారం రైతులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. రుణమాఫీ అయిన రైతులు రెన్యూవల్ చేసుకోవడం, తిరిగి రుణం పొందడం వంటి వాటి కోసం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున బ్యాంకుకు వచ్చారు. మాఫీ డబ్బులు తీసుకునే రైతులు వారికి సంబంధించిన అన్ని రకాల ధ్రువపత్రాలు ఇచ్చినా.. వెంటనే మాఫీ డబ్బులు చెల్లించడం లేదని, రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.

పరిసరాల అపరిశుభ్రతతోనే రోగాలు



పాన్‌గల్: పరిసరాల అపరిశుభ్రతతోనే రోగాలు సంభవిస్తున్నాయని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని రేమద్దులలో డెంగీ బారిన పడిన మండ్ల వెంకటమ్మ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యు లు, ఇంటి పరిసరాలలో ఉన్న కుటుంబ సభ్యుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిల్వ నీటితో పరిసరాల అపరిశుభ్రతతో దోమలు వృద్ధి చెంది రోగాలు సంభవిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్లు తారశశాంక్, లారెన్స్, వైద్య సిబ్బంది రాంచందర్, మదన్‌గోపాల్, సతీష్, తిరుపత య్య, శాంతమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు



ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని వీరన్న గుట్టపై వెలిసిన భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయం వద్ద సోమవారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అలుగు పారిన పెద్దచెరువు



అమరచింత: పెద్ద చెరువు అలుగు పారుతుండటంతో రైతులతో కలిసి సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అలుగు వద్దకు చేరుకుని స్థానిక రైతులతో కలిసి ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోనే అత్యంత భారీ ఆయకట్టు గల చెరువు అని, చెరువు కింద సుమారు 560 ఎకరాలు సాగవుతుందని తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

అమరచింత: మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్‌చాంద్, ఇమ్ము కుటుంబాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. రాంనగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన చిరు మృతదేహానికి నివాళులర్పించి, ఖర్చుల నిమిత్తం నగదును కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, పోసిరిగారి విష్ణు, హనుమంతునాయక్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు సెల్‌ఫోన్లు రికవరీ

ఖిల్లాఘనపురం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులకు సంబంధించిన ఐదు సెల్‌ఫోన్లను రికవరీ చేసి అప్పగించినట్లు ఇన్‌చార్జ్ ఎస్‌ఐ నరేష్‌కుమార్ సోమవారం తెలిపారు. మండలంలోని షాపురం గ్రామానికి చెందిన బోయవెంకటేష్, ఖిల్లాఘనపురం గ్రామానికి చెందిన మండ్ల నరేష్, కొత్తమొల్గరకు చెందిన మహేష్, తిర్మలాయపల్లి కి చెందిన అశోక్, వెంకటేష్‌కు చెందిన సెల్‌ఫోన్లు వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకోవడం జరిగిందన్నారు. వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించామన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

కోడేరు: వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌ఐ గోకారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 7 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు.



రాయినిపల్లి సమీపంలో రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు



పాన్‌గల్ మండలం బండపల్లి శివారులో పంట పొలంలో ఇసుక మేటలు

శాంతించిన వరుణుడు



పాన్‌గల్ మండలం జమ్మాపూర్ వద్ద భీమా కాల్వకు గండి

- కురిసిన వర్షాలకు అలుగులు పారిన చెరువులు
- కొట్టుకుపోయిన రోడ్లు
- పంట పొలాల్లో మేట వేసిన ఇసుక

పాన్‌గల్: మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులు, వాగులు పొంగిపొర్లాయి. మండలంలోని భీమా, కేఎల్‌ఐ మేజర్ 6 కాల్వలు తెగిపోవడంతో రోడ్లు కోతలకు గురయ్యాయి. సోమవారం కొంత వరకు ఉపసమనం అయినా ముసురు వర్షం కురుస్తూనే ఉంది. మండలంలో 10 మట్టి ఇళ్లు కూలిపోగా.. సుమారు 35 చెరువులు అలుగులు పారుతున్నాయి. వందల ఎకరాలల్లో పంట పొలాలు నీట మునగడం, ఇసుక మేటలు పేరుకుపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. తెగిన సాగునీటి కాల్వలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో నీరు వృథాగా రైతుల పంట పొలాల మీదుగానే ప్రవహిస్తోంది. అధికారులు నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం పరంగా సహాయం అందేలా చూడాలని మండల రైతులు కోరుతున్నారు. మండలంలోని మాందాపూర్‌లోని వీరన్న చెరువు అలుగు పారడంపై సోమవారం మాజీ సర్పంచులు కృష్ణయ్యసాగర్, జయరాములుసాగర్, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి రైతులతో కలిసి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గోవర్ధన్‌సాగర్, రైతులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: రెండు రోజుల పాటు జోరుగా కురిసిన వర్షం మూడో రోజు శాంతించింది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ముసురు పట్టింది. రెండు రోజుల పాటు కురిసిన వర్షానికి బుద్దారం చెరువు అలుగు ముందున్న మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో రైతులు అవస్థలు పడ్డారు.

పంట నష్టం జరగకుండా..

వనపర్తి రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగసముద్రం రిజర్వాయర్ గేట్లు తెరిచినప్పుడు నీటి ప్రవాహానికి శేరుపల్లి శివారులోని పంటలకు నష్టం వాటిల్లకుండా గైడ్ వాల్ నిర్మించాలని సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్ రైతులతో కలిసి తహసీల్దార్ మురళికి వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్, రైతులతో కలిసి మోకాపై పరిశీలించారు. వందల ఎకరాల పంటలు నీటిపాలు అవుతున్నాయని రైతులు అధికారులకు వివరించారు. శాశ్వత హద్దులు ఏర్పరచి రక్షణ వాల్ నిర్మించాలన్నారు. సర్వేర్‌తో సర్వే చేయిస్తానని తహసీల్దార్ రైతులకు హామీ ఇచ్చారు.



శేరుపల్లి వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

రాంపురంలో బీటీ రోడ్డును పరిశీలిస్తున్న పీఆర్ డీఈ



కోతకు గురైన రోడ్డు

వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని రాంపురం గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు కోతకు గురైందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆయన రోడ్డును పరిశీలించాల్సిందిగా పీఆర్ అధికారులకు సూచించారు. పీఆర్ డీఈ బండారు శ్రీనివాసులు, ఏఈ కార్తీక్ సోమవారం కోతకు గురైన రోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో రంజిత్‌కుమార్, సత్యానారాయణరెడ్డి, భగవంతునాయుడు, బాలరాజు, విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ అలుగు నీటిలో మునిగిన పంట పొలాలు



గోపల్‌దిన్నె రిజర్వాయర్ కింద..

వీపనగండ్ల: గోపల్‌దిన్నె రిజర్వాయర్ అలుగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అలుగు సమీపంలోని పంట పొలాలు నీట మునగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. గోపల్‌దిన్నె, వీపనగండ్ల, గోవర్ధనగిరి గ్రామాలకు చెందిన పలువురి పంట పొలాల్లోకి రిజర్వాయర్ అలుగు నీరు చేరుకోవడంతో వరి మడులలో ఇసుక మేట వేసింది. అధికారులు పంట పొలాలను పరిశీలించి పరిహారాన్ని చెల్లించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

ఖిల్లాఘనపురం, గట్టుకాడిపల్లి రైతుల మధ్య నీటి గొడవ



సోళీపురంలో రైతులతో మాట్లాడి తూముకు మట్టి వేయిస్తున్న ఆర్‌ఐ గణేష్

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువులో పంటలు సాగుచేసుకున్న రైతులు పంటలు మునుగుతున్నాయని తూమును ఎక్కువగా తీశారు. ఒక్కసారిగా నీళ్లు పెద్ద ఎత్తున అలుగు ద్వారా రావడంతో కింది భాగాన వరి పంటలు సాగు చేసుకున్న గట్టుకాడిపల్లి రైతులు అడ్డుకున్నారు. ఈ విషయంలో రెండు గ్రామాల రైతుల మధ్యన ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఐబీ ఏఈ వెంకటేష్ చెరువు వద్దకు వెళ్లి ఇరుగ్రామాల రైతులతో మాట్లాడారు. వారికి నచ్చజెప్పి మోస్తరుగా నీటిని మూడు తూముల ద్వారా వదల్తామని తెలిపారు. మండలంలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, తెగిన చెరువులను అధికారులు పరిశీలించారు. సోళీపురంలో చెరువు అలుగు వద్ద పెద్దగా గండిపడటంతో ఎవరో కావాలనే చేశారని గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ పాండునాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఆర్‌ఐ గణేష్‌ను క్షేత్ర పరిశీలనకు పంపడంతో ఆయన చెరువు వద్ద పరిశీలించారు. జేసీబీ సహాయంతో తిరిగి అలుగుకు మట్టి వేయించారు. మల్కిమియాన్‌పల్లి వాగు వద్ద కోతకు గురై గ్రామానికి చెందిన కప్పెట చెన్నయ్య వరి పంట కొట్టుకుపోవడంతో సోమవారం ఏఈఓ పవన్‌కళ్యాణ్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. కమాలోద్దీన్‌పూర్ చెరువు అలుగు పారడంతో ఆ ప్రాంతంలో నాటిన వరి పంట నీటమునిగింది. రెండు రోజుల్లో మొత్తం 14 ఇళ్లు కూలిపోయినట్లు తహసీల్దార్ తెలిపారు.

చెక్కుల పంపిణీ

పెద్దకొత్తపల్లి: జొన్నలబొగుడ గ్రామానికి చెందిన తేజ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ. 60 వేలు, అదేవిధంగా రాంబాబుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పజియానాయక్, కురుమూర్తి, ధర్మేందర్ పాల్గొన్నారు.

కొండచిలువ పట్టివేత



ఆత్మకూర్: వ్యవసాయ బావి చుట్టూ వేసిన వలకు కొండచిలువ చిక్కిన ఘటన సోమవారం పట్టణంలో చోటు చేసుకుంది. సీఐ శివకుమార్ కథనం మేరకు.. పట్టణ శివారులో రైతు రాము తన పొలంలో పశువులు బావిలో పడకుండా చుట్టూ వల కట్టాడు. సోమవారం వలకు కొండచిలువ చిక్కుకొని కనిపించగా డయల్ 100కు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి సీఐతో పాటు ఎస్‌ఐ నరేందర్ చేరుకొని స్నేక్ సొసైటీ కృష్ణసాగర్‌కు తెలియజేశారు. ఆయన వచ్చి కొండచిలువను పట్టుకొని అడవిలో వదిలిపెడతామని చెప్పారు. వర్షాలకు మొసళ్లు, కొండచిలువలు వస్తుంటాయని.. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ సిబ్బంది తిరుపతిరెడ్డి, బాలీశ్వర్‌రెడ్డి, బాలరాజు, శ్రీహరి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

వనపర్తి టౌన్: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లా కేంద్రంలోని 6వ వార్డు పరిధిలోని మెట్టుపల్లిలో కురుమన్న ఇళ్లు కూలిపోయింది. విషయాన్ని కాంగ్రెస్ నాయకుడు నందిమల్ల యాదయ్య రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో చిన్నారెడ్డి పంపిన రూ. 6వేల ఆర్థికసాయాన్ని నాయకులు బి.కృష్ణ, చీర్ల జనార్దన్ సోమవారం బాధితులకు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వం ద్వారా అందాల్సిన సాయాన్ని చిన్నారెడ్డి అధికారులతో మాట్లాడి ఇప్పిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాగి వేణు, వేణాచారి, వెంకటేశ్వర్‌రెడ్డి, అబ్దుల్లా, దాసరాజు భాస్కర్, ఆసిఫ్, రాంబాబు, విజయ్, వెంకటేశ్వర్, నందిమల్ల రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్: శ్రీరంగాపురం మండలంలోని తాటిపాములకు చెందిన నాగరాజు, గోపాల్ ఇళ్లు కూలిపోయి నిరాశ్రయులయ్యారు. దీంతో వనపర్తి పట్టణానికి చెందిన తిరుమల డెవలపర్స్ అధినేత మహేష్ బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున రూ.10వేల ఆర్థిక సహాయం పంపించారు. నగదును వనపర్తి పట్టణ నాయీబ్రాహ్మణ అధ్యక్షుడు చంద్రకుమార్ గ్రామంలో బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు రమేష్, పాండు, శ్రీను, మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మెట్టుపల్లిలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తాటిపాములలో..

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వీపనగండ్ల: అకాల వర్షాలతో పంటలను కోల్పోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎత్తం మహేష్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రానికి సమీపంలో భీమా కాల్వకు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. భీమా కాల్వలో 15 కిలోమీటర్ల మేర జమ్ము, షిల్ట్ పేరుకుపోవడం వల్లే కాల్వకు గండి పడిందని, షిల్ట్‌ను తొలగించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందించలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు రైతుల పంట పొలాలను సందర్శించి నష్టపోయిన పంటకు వెంటనే పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విష్ణు, బాలయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



తెగిన భీమా కాల్వను పరిశీలిస్తున్న నాయకులు

శిథిల ఇళ్లలో నివసించొద్దు: తహసీల్దార్

కొత్తకోట రూరల్: మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా కొత్తకోట మండలంలోని వడ్డెవాటలో బాల్‌రాం, హరిజన్ మొగులన్న, అదేవిధంగా కనిమెట్టకు చెందిన కటికె మహేందర్, నాటవెల్లికి చెందిన నందిని, చర్లపల్లికి చెందిన ఎస్.చంద్రయ్యకు చెందిన మట్టి మిద్దెలు కూలిపోవడంతో స్థానిక తహసీల్దార్ ఎం.వెంకటేశ్వర్లు సోమవారం సిబ్బందితో కలిసి ఆయా గ్రామాలకు వెళ్లి పరిశీలించారు. భూత్‌కూర్ గ్రామంలో వర్షానికి తడిసిన మట్టి మిద్దె కూలేందుకు సిద్ధంగా ఉండటంతో కుటుంబ సభ్యులను వేరే చోటకు తరలించినట్లు, మండలంలో కూలిపోయిన ఇళ్ల వివరాల నివేదికలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు వరద నీటితో నిండిపోవడంతో పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని సూచించారు. వర్షాలు తగ్గుముఖం అయ్యేవరకు ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచించారు.



భూత్‌కూర్ కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇంటిని పరిశీస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

కొనసాగుతున్న కుటుంబ సభ్యుల నిర్ధారణ

అమరచింత: రుణమాఫీ కాని రైతుల వివరాలతో పాటు ఒకే రేషన్ కార్డు కలిగిన రైతుల వివరాలను సేకరించే కార్యక్రమం మండలంలో కొనసాగుతుంది. మండలంలోని కిష్టంపల్లి, చంద్రగఢ్ గ్రామాల్లో ఏఓ అరవింద్‌తో పాటు ఏఈఓలు ఆయా గ్రామాలను సందర్శించి రైతు కుటుంబ సభ్యుల వివరాలను బహిరంగంగా విచారించి నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పట్టాపాస్ పుస్తకాలు వేర్వేరుగా ఉండి బ్యాంకు ద్వారా రుణాలు పొందిన రైతులకు ఒకే రేషన్ కార్డు ఉండటం వంటి వ్యవహారాలతో పాటు రేషన్ కార్డులో పేర్లు లేని రైతుల గురించి పూర్తిగా సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



విచారిస్తున్న ఏఓ అరవింద్

మద్దలేశ్వరి ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న పద్మశాలీలు

అమరచింత: పట్టణంలో వెలసిన మద్దలేశ్వరి మాత ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన సోమవారం అమ్మవారికి పానకం, ఫలహారంతో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం తొలిబోనంతో అమ్మవారికి మొక్కులు చెల్లించి పొటేళ్లు బలిస్తారని తెలిపారు. బుధవారం రెండో బోనం సమర్పణతో అమ్మవారి ఉత్సవాలు ముగుస్తాయన్నారు. పద్మశాలీల ఇంటి దేవతగా పూజలందుకుంటున్న మద్దలేశ్వరి మాత ఉత్సవాలను ప్రతి సంవత్సరం శ్రావణ మాసం ముగిసిన తర్వాత నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ అని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు మహంకాళి విష్ణు, కార్యదర్శి మహంకాళి ప్రభాకర్‌గౌండ్లు, మేటికాపులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్సార్



కొత్తకోటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జిల్లాకేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వనపర్తి టౌన్: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడు దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బి.కృష్ణ, చీర్ల జనార్దన్, రాగి వేణు, వేణాచారి, బాబా, నాగరాజు, అబ్దుల్లా, ఎల్లయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, దాసరాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేష్, రామకృష్ణారెడ్డి, దేవిజానాయక్, నాగేశ్వర్, డాక్టర్ నరేందర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, రామ్‌శర్మ, శ్యామ రాజు, ప్రకాష్, లింగస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూర్: మండలంలోని మూలమల్లలో కాంగ్రెస్ నాయకులు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మన్న, సుధాకర్, వెంకటన్న, ఊషన్న, రాజు, ఖాసీం, ఆనంద్, శేఖర్, సూరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తన హయాంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి, వారి అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కొనియాడారు.. దివంగత మహా నేత వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేస్త్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, శ్రీనివాస్‌రెడ్డి, బోయేజ్, పి.ప్రశాంత్, డాక్టర్ పీజే బాబు, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, బీచుపల్లియాదవ్, సాకబాలనారాయణ, సుభాష్, ముజీబ్ తదితరులు ఉన్నారు.

మదనాపురం: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ రాజశేఖరెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల కార్యాలయంలో సోమవారం కార్యకర్తలు, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజ్జెల నాగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, రామచంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, వెంకట్ నారాయణ, మణివర్ధన్‌రెడ్డి, వడ్డె బాలస్వామి, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల కోసం ఉచిత విద్య, కరెంట్, వైద్యం వంటి పథకాలు అమలు చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్‌పేట మండల ఇన్‌చార్జ్ సత్యశీలారెడ్డి, టౌన్ అధ్యక్షుడు శివన్న, ఉపాధ్యక్షుడు నాగశేషి, శేఖర్, శాంతయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



గోపాల్‌పేటలో..



మదనాపురంలో..